

లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి 100 మందికి వైద్యసేవలు అందించారు. పట్టణంలోని కాలేజ్ రోడ్‌లోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు లయన్ సూదా గణపతి నేతృత్వంలో ఈ శిబిరం నిర్వహించారు. గణపతి మాట్లా డుతూ, హైదరాబాద్‌కు చెందిన ఎవిఎస్ హాస్పిటల్స్ పర్యవేక్షణలో వెరికోస్ వెయిన్స్ చికిత్సపై ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఎవిఎస్ హాస్పిటల్స్ డాక్టర్ బి.లావణ్య, కౌన్సిలర్ పి.భాను శ్రీ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాస్, వేద నేచురల్స్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ వి.నరేంద్రదేవ్, లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ బెహరా వీర హనుమంతరావు, ఫాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ లయన్ సేట్ అనిల్ కుమార్, ఐపిపి లయన్ రవణం వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లు కార్మికుల వెతలు..

- దుమ్మూ ధూళితో సహవాసం
- అనారోగ్యాలతో ఆపసోపాలు
- వైద్య శిబిరాలు పెట్టని యాజమాన్యాలు
- కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం


రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ రైసు మిల్లులలో పని చేస్తున్న జట్టు కార్మికులు (హమాలీలు) శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కార్మిక చట్టాలు వీరికి వర్తించకుండా ఆయా యాజమాన్యాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. అయినా అధికార యంత్రాంగం హమాలీల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఆరోగ్యాలను ఫణంగా పెట్టి నిత్యం దుమ్మూ ధూళితో సహవాసం చేస్తూ శ్రమిస్తున్నప్పటికీ పనికి తగ్గ కూలి డబ్బులు అందని పరిస్థితి ఉంది. తీవ్ర అనారోగ్యాలతో పని చేస్తున్నా యాజమాన్యాలు వీరి ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించడం లేదు. వాస్తవానికి ఆరోగ్య శిబిరాలను నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బాయిల్డ్, రైస్ మిల్లులు చిన్నా పెద్దా కలిపి సుమారు 530 వరకు ఉన్నాయి. వీటిల్లో దాదాపుగా 35 వేల మందికి పైగా జట్టు కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో 20 శాతం మంది మహిళా కార్మికులు ఉన్నట్టు అంచనా. గొల్లప్రోలు, పిఠాపురం, కాకినాడ, సామర్లకోట, పెదపూడి, కరప, మండపేట, రాయవరం, ఆలమూరు, రాయవరం, కపిలేశ్వరపురం, బిక్కవోలు, అనపర్తి తదితర మండలాల్లో రైసు మిల్లులు ఎక్కువగా ఉన్నాయి. పురుషులు ధాన్యం బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్, మిల్లింగ్ చేయడం తదితర పనులు చేస్తే, మహిళ కార్మికులు నూక, తవుడు ఎత్తడం, శుభ్రం చేయడం పనులు చేస్తుంటారు.

అనారోగ్య సమస్యలతో సతమతం

రైస్ మిల్లులలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు నిత్యం అనారోగ్య సమస్యలతోనే సతమతమవుతున్నారు. శ్వాశ సంబంధిత వ్యాధులతో మెజారిటీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వెన్ను నొప్పి, చర్మవ్యాధులు, తల నొప్పితో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. మిల్లు నుంచి వచ్చే దుమ్మూ ధూళి వల్ల ఊపిరితిత్తుల సమస్యలను సైతం ఎదుర్కొంటున్నారు. దగ్గు, కంటి ఎలర్జీతో బాధపడుతున్నారు.

పనికి తగ్గ కూలి, సౌకర్యాలు నిల్


అసంఘటిత రంగంలోకి వచ్చే జట్టు కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చట్టాలున్నా ఈ కార్మికులకు సక్రమంగా అమలు కావడం లేదు. పనికి తగ్గ కూలి రాకపోవడంతో కార్మికుల జీవన స్థితిగతులు దెబ్బతింటున్నాయి. ఇప్పటికే నిత్యవసరాలు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అన్ని వస్తువుల ధరలు రెండేళ్లతో పోల్చుకుంటే ధరలు రెట్టింపు అయ్యాయి. పనికి తగిన వేతనం అందడం లేదని పలువురు కార్మికులు వాపోతున్నారు. రోజంతా రెక్కలు ముక్కలు చేసుకున్నా నామ మాత్రపు కూలి మాత్రమే దక్కుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిల్లుల్లో పని చేయడం వలన 40 ఏళ్లకే ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

కానరాని వైద్య శిబిరాలు

సిబ్బందిని మిల్లు వద్దకు తీసుకువచ్చి వైద్య శిబిరాలు నిర్వహించాల్సి ఉన్నా ఎక్కడా అమలు కావడం లేదని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. నిబంధనల మేరకు 8 గంటలు మాత్రమే పనిచేయాల్సి ఉండగా కొన్నిచోట్ల 18 గంటలు పని చేయాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. మహిళలకు కనీస వేతనం, ప్రసూతి సెలవులు తదితర సదుపాయాలు అమలు కావడం లేదు. కార్మిక శాఖ నిబంధనల ప్రకారం 40 కేజీల బరువు మించకూడదు.అయితే పలు చోట్ల మిల్లుల యజమానులు నిబంధనల పక్కన పెట్టి 75 నుండి 80 కేజీల బరువులను కూడా మోయిస్తున్నాయి.

పట్టని చట్టాలు

20 మందికి పైబడి కార్మికులు పని చేస్తుంటే వారికి పిఎఫ్ తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలి, ప్రభుత్వ సెలవు దినాల్లో వేతనాలు చెల్లించడం వంటి చట్టాలు అమలు జిల్లాలో అంతంత మాత్రంగానే ఉందని కార్మికులు గగ్గోలు పెడుతున్నారు. పని చేసే చోట కార్మికుడు ప్రమాదానికి గురైతే అతడికి యాజమాన్యం నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఆ కార్మికుడు పూర్తిగా కోలుకునే వరకూ అతడి కుటుంబానికి జీవన భృతి కల్పించాల్సి ఉంది. కార్మికులు ప్రమాదానికి గురైతే కేవలం ప్రాథమిక చికిత్స చేయించి యజమానులు చేతులు దులుపుకొంటున్న పరిస్థితి ఏర్పడింది. అధికారులు సైతం పట్టించుకోని పరిస్థితి ఉంది.




కార్మిక చట్టాలు అమలు చేయాలి

బరువు 40 కేజీల కంటే ఎక్కువ ఉండకూడదు. సంక్షేమ బోర్డు వీరికి అమలు చేయాలి. ప్రమాదాల నివారణకు సదుపాయాలు కల్పించాలి. ఇతర రాష్ట్రాల కార్మికులకు కాక స్థానిక హమాలీలకు ఉపాధి కల్పించాలి. కార్మికుల పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించాలి. ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. చట్టాలు సక్రమంగా అమలయ్యేలా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలి.

-సిహెచ్.రాజ్‌కుమార్, సిఐటియు, జిల్లా ప్రధాన కార్యదర్శి.

రైతుల అభ్యున్నతికి కృషి చేయాలి

ప్రజాశక్తి -మామిడికుదురు


త్రీమెన్ కమిటీచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

రైతుల అభ్యున్నతికి సహకార సంఘాలు కృషి చేయాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు. పాశర్లపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలోఆదివారం ఛైర్మన్‌గా మందా గాంధీ, పర్సన్‌లు గా బొంతు మహాలక్ష్మి నాగ కుమారి, యర్రం శెట్టి దుర్గా రాజేశ్వరిల చేత ఎంఎల్ఎ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినేడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వము అండగా నిలిచిం దన్నారు. నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి మాట్లాడుతూ సొసైటీలు సకాలంలో ఎరువులు, విత్తనాలు, రుణాలు అందించి రైతులకు చేయూతనివ్వాలన్నారు ఈ సందర్భంగా ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ దీర్ఘకాల, స్వల్పకాల రుణాల మంజూరుతో పాటు సబ్సిడీ పై ఎరువులు పురుగు మందులు సకాలం లో అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, జనసేనమండల అధ్యక్షుడు జాలెం శ్రీనివాస రాజా, మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, సిఇఒ ఏసురావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - అంబాజీపేట


తైక్వాండో పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కోచ్ త్రిమూర్తులు

రాష్ట్రస్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ తైక్వాండో పోటీలకు అంబాజీపేటకు చెందిన అయిదుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు హెచ్ఎం కె.సాయిరాం, పీడీ ఉమామహేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4న కాకినాడలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో అండర్-14 బాలికల విభాగంలో 20 కేజీలలో కె.సుందరి హరిప్రియ (అంబాజీపేట హైస్కూల్) యు-24 కేజీలలో వై.ఇషా శ్రీనిజ (లక్ష్మీభారతి కాన్వెంట్), యు-32 కేజీలలో ఎం.మౌనిక (హైస్కూల్ తొండవరం), యు-41 కేజీ బి.హేమ (సెయింట్ జోసఫ్ స్కూల్), అండర్-17 విభాగంలో యు-46 కేజీ పి.చరణ్యశ్రీ అంబాజీపేట మొదటి స్థానం సాధించి రాష్ట్ర పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పీడీలు ఆదిలక్ష్మి, సూర్యకుమారిలు, కోచ్‌లు కుమారి, రాజశేఖర్‌లుగా రిఫరీస్‌గా వ్యవహరించారు. భార్గవి, ఆదిత్య, విజయ్, భార్గేష్, మణికంఠ, నారాయణ,సాయి దుర్గా పాల్గొన్నారు. విజేతలను ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, తైక్వాండో సీనియర్ కుచ్ పి.త్రిమూర్తులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అభినందించారు.

వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణను సత్కరించిన బొత్స

ప్రజాశక్తి - ముమ్మిడివరం


వైసిపి కేంద్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితుడైన పితాని బాలకృష్ణను, శాసన మండలి ప్రతిపక్ష నేత, ఉభయ గోదావరి జిల్లాల పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ దుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆదివారం విశాఖలోని బొత్స స్వగృహంలో మర్యాదపూర్వకంగా ఆయనను బాలకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా బొత్సకు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఇరువురు ప్రస్తుత రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యవర్గ సభ్యునిగా నియామకం పొందిన బాలకృష్ణను బొత్స అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు గోదావరి భవన్‌లో 'పిజిఆర్ఎస్'

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు ఈనెల 6న సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిస్తారని, అర్జీదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం కోసం 1100 నెంబర్‌కు కాల్ చేయవచ్చు నన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవ డానికి 'మీకోసం డాట్ ఎపి డాట్ జిఒవి డాట్ ఇన్' వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. పిజిఆర్ఎస్‌లో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను రాత పూర్వకంగా అందజేయాలన్నారు. సమస్య పరిష్కారమైనప్పుడు అర్జీదారుని ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్‌ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సాప్‌లో పంపడం జరుగుతుందన్నారు. మండల, డివిజన్, పురపాలక సంఘ స్థాయిలలో పిజిఆర్ఎస్ కార్యక్ర మాలు ఆ యొక్క స్థాయి సమస్యలపై యథావిధిగా కొనసాగుతాయన్నారు. అర్జీదారులు కేవలం జిల్లా స్థాయిలో సమస్యల పరిష్కారం కొరకు మాత్రమే కలెక్టరేట్ నందు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్టూ'నిజం'



అపరిశుభ్రతకు నిలయంగా వాసాలరేవు

ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిన చెరువు

ప్రజాశక్తి - రామచంద్రపురం


వాసాలరేవులో వ్యర్థాలతో పూడుకుపోయిన చెరువు

కె.గంగవరం మండలంలోని దంగేరు పంచాయతీ పరిధిలో గల వాసాలరేవు గ్రామం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. చిట్టచివరి కుగ్రామమైన వాసాలరేవులో మత్స్యకారులు అధిక శాతం జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో నేటికీ డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదు. దీంతో పాటుగా పారిశుధ్యం అధ్వాన్నంగా ఉంది. ఇక్కడ ఊరు మధ్యలో గల చెరువు గ్రామస్తులు చేపల చెరువుగా విని యోగించు కుంటున్నారు. అయితే చుట్టుపక్కల కుటుంబాలని ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ కవర్లు తదితర పదార్థాలన్నీ చెరువులో వేయడంతో పాటు చెరువు అంతా చెత్తతో పూర్తిగా నిండిపోయింది. దీంతో వ్యర్థాలు దుర్వాసన వెదగజల్లుతున్నాయి. ఈ ప్రాంతంలో ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఈ చెరువు చుట్టూ జనావాసాలు ఉండటంతో స్థానికులు దోమల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ అధికారులు దీనిపై దృష్టి సారించి వెంటనే చెరువును శుభ్రపరచాలని, చెరువులో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని, పరిసర నివాసాల ప్రజలు చెరువులో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అనేక మంది అనారోగ్యం బారిన పడతారని అన్నారు. పారిశుధ్యంపై దృష్టి సారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

డ్రెయినేజీలు లేక ప్రజల ఇక్కట్లు

రోడ్లపైనే మురుగు నీరు

ప్రజాశక్తి - రామచంద్రపురం


డ్రెయినేజీలు లేక రోడ్లపై నిలిచిపోయిన మురుగునీరు

పంచాయతీ ఎన్నికలు జరిగి ఐదేళ్లు పూర్తవుతున్న తమ గ్రామానికి డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో, ఇళ్లలో వాడకం నీరు, వర్షం నీరు, మెయిన్ రోడ్డు పైనే నిలిచిపోయి తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాతకోట గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కె.గంగవరం మండలంలోని పాతకోట గ్రామపంచాయతీ ఒకటో వార్డు మెయిన్ వీధిలో ఇప్పటివరకు డ్రెయినేజీ వ్యవస్థ లేదు. మెయిన్ రోడ్డు రెండువైపులా డ్రెయినేజీ లేకపోవడంతో ఇక్కడ ప్రజలు ఇళ్లలో ఉపయోగించే నీరంతా రోడ్లపైన ప్రవహిస్తోంది. దీంతో పాటుగా వర్షం వస్తే మరింతగా నీరు నిలిచిపోతోంది. దీంతో ఈ ప్రాంతంలో మురుగనీటితో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో పలువురు రోగాల బారిన పడుతున్నారు. డ్రెయినేజీ నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి ఒకటో వార్డులో రామాలయం నాలుగు రోడ్ల వీధుల్లో డ్రెయినేజీలు నిర్మించి సమస్య పరిష్కరించాలని పాతకోట గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా ఆయుష్ డెంటల్ కేర్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం


కేక్ కట్ చేస్తున్న డాక్టర్ ఆనంద్

ఆయుష్ డెంటల్ కేర్ 9వ వార్షికోత్స వాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మేనేజర్ శ్యామ్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి 15వ తేది వరకు ఉచిత డెంటల్ చెకప్, ఒ.పి, డెంటల్ ఎక్సరే తదితర ట్రీట్‌మెంట్‌లపై 30 శాతం డిస్కౌంట్ కలదని తెలిపారు. అవసరమైన వారికి మందులతో పాటు మౌత్ వాష్, పేస్టు ఏదైన ట్రీట్‌మెంట్ చేయించుకున్న వారికి ఉచితంగా పళ్ళ క్లీనింగ్ చేస్తారన్నారు. డాక్టర్ సజన్ ఆనంద్ మాట్లాడుతూ అనేక మందికి ఇంప్లాంట్స్ పద్ధతి ద్వారా పిక్సిడ్ పళ్లు కట్టుట, యాక్సిడెంట్‌లో విరిగిన దవడ ఎముకను అతి సులువుగా సర్జరీ ద్వారా సరిచేస్తామన్నారు. అత్యాధునిక పరికరంతో పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని దంత సమస్యలకు చక్కటి పరిష్కారం చూపించడమే కాకుండా ఇహెచ్ఎస్ డెంటల్ హస్పటల్స్ విభాగంలో ఎపిలోనే టాప్-3 హాస్పిటల్‌లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఆసుపత్రి 9వ వార్షికోత్సవం సందర్భంగా టిడిపి నాయకులు సత్యం ఫౌండేషన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్యం కేక్ కటింగ్ చేసి ఆసుపత్రి సిబ్బందికి డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి చినబాబు, విజయానంద్, వైద్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం, ఆలమూరు


సాత్విక్ చెక్కు అందజేస్తున్న ప్రముఖులు

జిల్లా కేంద్రం అమలాపురంలో కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కాత్వా) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, మెడిసిన్ చదువుల్లో ప్రతిభ కనబరిచిన 650 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఆదివారం నిర్వహించిన ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమంలో తులసీ సీడ్స్ అధినేత తులసీ రామచంద్ర ప్రభు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కషి చేస్తేనే సమాజం అభివద్ధి చెందుతుందన్నారు. హైదరాబాద్ ఆలివ్ స్వీట్స్ అధినేత ఆలివ్ దొరరాజు గత ఏడాది ఎస్-ఎస్‌సి పరీక్షల్లో 596 మార్కులతో ప్రతిభ కనబరిచిన పెద్దిరెడ్డి మోహన్ కష్ణ సాత్విక్‌కు రూ.1 లక్ష నగదు పురస్కారం అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందం, ఉభయ గోదావరి గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ, సాయి బాలాజీ ట్రస్ట్ అలవరం అధినేత బండిగుప్తావు పాండురంగ, అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిట్నీడి నిరంజని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆకుల రామకృష్ణ, దేశంశెట్టి లక్ష్మీ నారాయణ, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు, పారిశ్రామికవేత్త తాడి నరసింహారావు, కాత్వా వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లా నారాయణ, రాష్ట్ర అధ్యక్షులు లీలా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సాత్విక్‌కు అభినందన

ఆలమూరు మండలంలోని కలవచర్లకి చెందిన సాత్విక్ 2025లో 10వ తరగతి ఫలితాల్లో 596 మార్కులు సాధించినందుకు ఆదివారం రూ.లక్ష నగదు బహుమతి అందజేసినట్లు యుటిఎఫ్ మండల అధ్యక్షుడు అద్దరి శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు. అమలాపురంలో 'కాత్వా' ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ నగదను విద్యార్థి సాత్విక్‌కు ప్రముఖులు అందజేశారన్నారు. ఈ సందర్భంగా సాత్విక్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షు లు మైనర్ బాబు, కోనసీమ అధ్యక్షులు మేడిచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నందిపు శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి గంద్రోతు నాగేశ్వరరావు, కొత్తపేట నియోజకవర్గం కాత్వా అధ్యక్షులు అద్దరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అడపా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

బాధిత కుటుంబాలకు మంత్రి సుభాష్ సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం


ఆర్థిక సాయం అందిస్తున్న మంత్రి సుభాష్

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మరో కుటుంబానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. రామచంద్రపురం మండలం వెల్ల గ్రామానికి చెందిన వాసంశెట్టి దుర్గాప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతుని కుటుంబాన్ని మంత్రి సుభాష్ పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.20 వేల సాయం అంద జేశారు. అదే గ్రామానికి చెందిన ఈత వీరబాబు అనారో గ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్నారు. మంత్రి ఆకుటుంబాన్ని కూడా పరామర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేల సాయం అందించారు. మంత్రి వెంట రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు ఆకులనారాయణరావు, వట్టికూటి ఏసు బాబు, సురేష్, ఆకుల రాజేష్ గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

400 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నేత సత్తిబాబు

మూలస్థానం శ్రీ వెంకటేశ్వర వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రాజమహేంద్రవరం సుభద్ర హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, డాక్టర్ ఆకుల దుర్గాప్రసాద్ డయాబెటిస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో వైద్య పరీక్షలు చేశారు. సుమారు నాలుగు వందల మంది వరకు రోగులు హాజరు కాగా ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత పేదలకు వైద్య సదుపాయం అందిస్తున్న శ్రీ వెంకటేశ్వర వెల్ఫేర్ సొసైటీ సేవలను పలువురు ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ లంక వరప్రసాద్, గానుగుల చిన్న, ఆకుల సత్తయ్య, రేలంగి వీరస్వామి, ఇనపకోళ్ల రామకృష్ణ, పట్టపగలు వీరస్వామి, సల్లాది జయప్రకాశ్ నారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.


అవార్డు తీసుకుంటున్న శ్రీవిద్య స్కూల్ అధినేత గాంధీ

ఇద్దరికి ఐకాన్ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని ఇరువురు ప్రయివేటు స్కూల్స్ అధినేతలు ఐకాన్ అవార్డులు అందుకున్నారు. మండలంలోని నర్సిపూడి శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత కామిరెడ్డి గాంధీ, కొత్తూరు బ్లూ బెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత ఈడుపుగంటి పద్మావతి ఉన్నారు. వీరికి ఎపి ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్(అప్స్) ఆధ్వర్యంలో ఐకాన్ అవార్డులు అందజేశారు. అవార్డులను విజయవాడలో జరిగిన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం, అకాడమిక్ అచీవర్స్ సెలబ్రేషన్స్ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిషోర్ చేతుల మీదుగా అందజేశారు. ప్రయివేటు స్కూల్స్ అభివృద్ధి, బలోపేతం, విద్యా ప్రమాణాల పెంపులో వీరి కృషిని గుర్తిస్తూ ఈ గౌరవం లభించినట్లు ఆలమూరు మండలం ప్రయివేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొబ్బా ఆది నారాయణ ఆదివారం విలేకరులకు తెలిపారు. దీంతో అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపిన వారిలో రాష్ట్ర అప్స్ కమిటీ సభ్యులు పెదపాటి సీతారాం, జిల్లా అధ్యక్షులు గుండు తాతరాజు, మండపేట జోన్ అధ్యక్షులు ఉమారాణి, జోనల్ సెక్రటరీ వంక రాంబాబు, సిద్ధార్థ అధినేత కె.ముల్లారావు, తదితరులు ఉన్నారు.

కుస్తీ పోటీల్లో 'ఎంపిఎస్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - మండపేట

కుస్తీ పోటీల్లో మండపేట 'ఎంపిఎస్' విద్యార్థి తాతపూడి నితీష్ బాబు ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. అండర్ -14 యాభై రెండు కిలోల విభాగంలో ఈ పోటీలు కాకినాడలో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 7 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. నితీష్ బాబును ఎంపిఎస్ విద్యాసంస్థల అధినేత, వల్లూరి చిన్నారావు తదితరులు, అభినందించారు.

మల్లావానితోటలో అన్నదానం

ప్రజాశక్తి - ఆలమూరు

మడికి శివారు మల్లావాని తోటలో విజయదశమి వేడుకలలో భాగంగా ఆది వారం భారీ అన్నదానం చేశారు. వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన యాత్రికులకు కమిటీ ఆధ్వర్యంలో అన్నదానానికి అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



ఘటనా స్థలంలో కారుపై కూర్చున్న లోవరాజు

మద్యం మత్తులో బైక్‌తో కారును ఢీకొన్న యువకుడు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల జాతీయ రహదారిపై ఆదివారం ఒక యువకుడు రాంగ్ రూట్‌లో బైక్ నడుపుతూ, మద్యం మత్తులో అతివేగంగా వస్తున్న కారును ఢీకొన్నాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మూలస్థానానికి చెందిన ఎస్. లోవరాజు నడుపుతున్న బైక్ నేరుగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో, కారు ముందు భాగం ధ్వంసమైంది. ప్రమాద తీవ్రతకు బైక్ నుజ్జునుజ్జు అయింది. అయితే బైక్ నడుపుతున్న యువకుడు కారు బానెట్‌పై, విండ్‌షీల్డ్ పగిలిన చోట కూర్చుండి పోయాడు. ప్రమాదం జరిగిన సమయంలో యువకుడు మద్యం తాగి ఉన్నాడని స్థానికులు తెలిపారు. రోడ్డుపై వాహనాలు రాకపోకలు నిలిచిపోగా, స్థానికులు, ప్రయాణికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. అలాగే గాయపడిన లోవరాజును 108 పై రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జి.నరేష్ తెలిపారు.

బాణసంచా తయారీ, నిల్వలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తితో కాకినాడ జిల్లా ఎస్‌పి బిందు మాధవ్





ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఈనెల చివరి వారంలో దీపావళి పండుగ నేపథ్యంలో బాణసంచా అక్రమ లేదా ప్రమాదకర తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని కాకినాడ జిల్లా ఎస్‌పి జి.బిందు మాధవ్ అన్నారు. బాణసంచా తయారీ, నిల్వ, తదితర అంశాలపై తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలపై ఆయన పలు సూచనలు ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. జిల్లాలో బాణసంచాను చట్టవిరుద్ధంగా లేదా తప్పుగా నిర్వహించడం వల్ల గతంలో కొన్ని ప్రమాదకర ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. దీపావళి సమయంలో ఇటువంటి ఘటనలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయని చెప్పారు. పలు చోట్ల కొన్ని పొరపాటైన పేలుడు సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ ఏడాది దీపావళి పండుగను ప్రమాదాలేవీ లేకుండా జరుపుకోవడానికి ఎస్‌డిపిఒ, సిఐలు, ఎస్‌ఐలు తగిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. తగు సూచనలు కచ్చితంగా అమలు చేయాలని ఎస్‌పి ఆదేశించారు.

మౌలిక తనిఖీలు..

లైసెన్సు పొందిన వారు టపాసుల తయారీ యూనిట్లను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం. లైసెన్సులో పేర్కొన్న నిబంధనలు పాటించబడ్డాయా లేదా ధృవీకరించడం, ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ యూనిట్లు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవడానికి ఆదేశాలు ఇచ్చాం.

తనిఖీ సమయంలో పరిగణించాల్సిన ముఖ్యాంశాలు..

ప్రాంగణం చుట్టూ, లోపల కనీసం 9 మీటర్ల విస్తీర్ణ ఖాళీగా ఉండేలా చర్యలు. నిర్మాణం పూర్తిగా అగ్ని నిరోధకమైనది (2 గంటల ఫైర్ రెసిస్టెంట్) అయి ఉండేలా చూడడం. తలుపులు బయటకు తెరిచే విధంగా ఉండేలా చర్యలు. కనీస వెడల్పు 100 సెం.మీ, ఎత్తు 200 సెం.మీ. ఉండేలా సూచనలు. ఆటోమేటిక్ వెంటిలేషన్ సిస్టమ్ తప్పనిసరిగా ఉండాలి. 18 సంవత్సరాల లోపు పిల్లలు, మహిళలు ఫ్యాక్టరీలో పనిచేయకుండా ఉండే విధంగా చూడడం. ఉద్యోగులకు ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణ ఉండాలి. 4 నెంబర్ల 5 కిలోల డ్రై పవడర్ ఎక్స్‌టింగ్విషర్స్, 5 ట్రక్కుల ఇసుక తప్పని సరిగా ఉండాలి. నీరు, ఇసుక సరిపడుగా అందు బాటులో ఉండాలి. ప్రాంగణంలో ఎటువంటి మంటలు లేదా వెలుగు దీపాలు లేదా అగ్ని పదార్థాలు ఉండకుండా చర్యలు.

నివాస ప్రాంతాలకు దూరంగా...

విద్యుత్ వ్యవస్థలు బహిరంగంగా కాకుండా, పూర్తిగా ఇన్సులేట్ చేయబడాలి. వ్యర్థ పదార్థాలను వెంటనే తీసివేసి, శుభ్రత పాటించాలి. పటాకుల తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలి. అనధికార వ్యక్తులను ప్రాంగణంలోకి అనుమతించకూడదు. ఫైర్ అలారం సిస్టమ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ప్రాంగణం లోపల లేదా చుట్టుపక్కల పటాసులు కాల్చకూడదు. పూర్తిగా అమర్చిన ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉండాలి. పటాసులను పోలీసుల దష్టికి మరుగున పడేందుకు కొందరు అక్రమంగా నివాస ప్రాంతాలలో నిల్వ చేస్తున్నారు. ఇలాంటి దాచిన నిల్వలను గుర్తించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. స్వాధీనం చేసుకున్న పటాకులను పోలీస్ స్టేషన్‌లో కాకుండా, లైసెన్సు ఉన్న మాగజైన్లలో భద్రపరచాలి.

అగ్నిప్రమాదాలకు గల కారణాలు


మెరుపులు, గాజు లేదా లెన్స్ ద్వారా సూర్యరశ్మలు చేరి మంటలవడం, అస్థిరమైన పేలుడు పదార్థాలు, కిరోసిన్ దీపాలు, గ్యాస్ వంటివి అగ్ని ప్రమాదాలకు కారణాలుగా నిలుస్తాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, స్టవ్‌లు అజాగ్రత్తగా వాడడం, నిర్లక్ష్య ధూమపానం, రసాయనాల చెత్త నిల్వ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

అదనపు సూచనలు

లైసెన్సుదారుల ప్రాంగణాలను రెవిన్యూ, ఫైర్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించాలి. అనధికార లేదా చట్టవిరుద్ధంగా పటాకుల కార్యకలాపాలు నిర్వహిస్తే, తీవ్ర చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఈ మార్గదర్శకాల్లో ఏవైనా ఉల్లంఘనలు జరిగితే, సంబంధిత పోలీస్ సిబ్బంది, అధికారులపై శిక్షాత్మక చర్యలు ఉంటాయి. సంబంధిత ఎస్‌డిపిఒలు ఈ సూచనలు అమలయ్యేలా పర్యవేక్షణ చేయాలి. లైసెన్సు లేకుండా దీపావళి మందుగుండు సామాను నిల్వ, రవాణా, విక్రయం చేస్తే తీవ్రంగా స్పందించాలి. చట్టబద్ధంగా లైసెన్సు పొందకుండా నిర్వహించే వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పోలీసు స్టేషన్ లెవెల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలి. ఈ కమిటీలలో తహశీల్దార్, ఎస్ఐ తప్పనిసరిగా ఉండాలి. గ్రామస్థాయిలో విఆర్ఒ, జిఎంఎస్‌కె (గ్రామ మాహితీ సేకరణ కారులు)లతో సమన్వయం చేసుకోవాలి. అక్రమంగా నిల్వచేసే ప్రదేశాలపై నిఘా ఉంచాలి. ఇంటెలిజెన్స్ సేకరించి సడెన్ రైడ్స్ నిర్వహించాలి. టపాసుల నిల్వలు నివాస ప్రాంతాలు, గోదాములు, షెడ్లు మొదలైన వాటిలో ఉండవచ్చునని భావించి బలమైన పర్యవేక్షణ చేయాలి.

లైసెన్సులు పరిశీలించాలి

ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లైసెన్సుదారుల జాబితా పూర్తిగా పరిశీలించాలి. ఇప్పటికే ఎన్ని లైసెన్సులు జారీ అయ్యాయో విభాగాల వారీగా నమోదు చేయాలి. తాత్కాలిక లైసెన్సులు, శాశ్వత లైసెన్సులు, వేర్వేరు జాబితాలు తయారు చేయాలి. లైసెన్సుదారులు ఉన్న స్థలాలను ప్రత్యక్షంగా తనిఖీ చేయాలి. లైసెన్సు నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే దానిపై ప్రమాద నివారణ దృష్టితో పూర్తిగా తనిఖీ చేయాలి. ప్రజల నుంచి సమాచారం పొందేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు చేయాలి. పౌరుల సహకారం ద్వారా అక్రమ నిల్వలపై సమాచారం సేకరించి వెంటనే స్పందించాలి. సంబంధిత శాఖలతో సమన్వయంతో నిఘా కొనసాగించాలి. రెవెన్యూ, ఫైర్, ఎలక్ట్రికల్ శాఖలతో కలిసి ఇన్‌స్పెక్షన్లు చేయాలి. పట్టుబడిన పటాసులను పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో భద్రపరచకూడదు. అవి లైసెన్సు ఉన్న గోదాములకు తాత్కాలికంగా తరలించాలి. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పట్టుదలతో వ్యవహరించాలి. పోలీస్ అధికారులు, సిబ్బందికి బాధ్యతలు కేటాయించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అదేశించాం. దీపావళి పండుగను సురక్షితంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలి.



హైకోర్టు న్యాయవాది సలాది శ్రీనివాస్‌బాబుకు సత్కారం

ఘనంగా అన్నదానం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

స్థానిక రాయుడుపాలెం శేషాద్రి నగర్‌లో బాలా కనకదుర్గమ్మ ఆలయం అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ లింగం రవి ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయవాది సలాది శ్రీనివాస్‌బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

చోరీలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కాజులూరు

చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గొల్లపాలెం ఎస్ఐ మోహన్‌కుమార్ సూచించారు. మండలంలోని కోలంకలో శనివారం రాత్రి జరిగిన చోరీ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల క్రితం పాలికి రాంబాబు హైదరాబాద్ వెళ్లడంతో అతని ఇంటిలోని 2 కాసుల బంగారు గొలుసును, వారం రోజుల క్రితం అత్తవారింటికి వెళ్ళిన పాలిక శ్రీనివాస్ ఇంటిలో 25 తులాల వెండిని దొంగలు ఎత్తుకుపోయారని అన్నారు. కావున గ్రామాల్లోకి కొత్త వ్యక్తులు వచ్చినట్లు గుర్తిస్తే వారిని ప్రశ్నించాలన్నారు. ముఖ్య కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే చోరీలు అరికట్టడం జరుగుతుందని తెలిపారు.

సర్వీస్ రోడ్డు నిర్మాణాన్ని మూలస్థానం వరకూ పొడిగించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మడికి కూరగాయల మార్కెట్ నుంచి చొప్పెల్ల వరకు జాతీయ రహదారిని ఆనుకుని మంజూరైన సర్వీస్ రోడ్డును మూలస్థానం వరకు పొడిగించాలని మండల టిడిపి అధ్యక్షులు ఈదల సత్తిబాబు కోరారు. ఈ అంశాన్ని ఆదివారం మూలస్థానం విచ్చేసిన ఎంఎల్‌సి సోము వీర్రాజుతో చర్చించారు. జాతీయ రహదారి అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్లాలని ఆయన వీర్రాజుకు విజ్ఞప్తిచేశారు. ఇది మూలస్థానం గ్రామ ప్రజల ఆకాంక్షగా సత్తిబాబు పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంఎల్‌సి వీర్రాజు అధిష్టానంతో చర్చించి చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నాగిరెడ్డి స్వామి, సలాది జెపి, తదితరులు పాల్గొన్నారు.



కొండలరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డాక్టర్ శ్రీకాంత్, నాయకులు

మృతుని కుటుంబానికి డాక్టర్ శ్రీకాంత్ పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పితృవియోగంతో బాధపడుతున్న ఉప్పలగుప్తం కోటుం వారి పేటకు చెందిన వైసిపి జెసిఎస్ కన్వీనర్ కోటుం లోవరాజు కుటుంబాన్ని ఆదివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పరామర్శించారు. లోవరాజు తండ్రి కొండలరావు ఇటీవల మృతి చెందారు. మృతుడు కొండలరావు చిత్రపటానికి డాక్టర్ శ్రీకాంత్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు మోటూరి సత్యం కాపు,గుద్దటి నాగరాజు,గంటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

స్వచ్ఛతాహి సేవలో మండపేటకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - మండపేట

స్వచ్ఛాతాహి సేవలో మండపేట మున్సిపాలిటీకి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే ప్రథమ స్థానం లభించిందని మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతాహి సేవలో విభాగానికి సంబంధించి ఉత్తమ సేవలు అందించినందుకు మండపేట మున్సిపాలిటీకి జిల్లాలో మొదటి స్థానం లభించింది అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతులు మీదుగా మండపేట మున్సిపల్ కమిషనర్ టివి.రంగారావు అవార్డును అందుకోనున్నారు. ఆయనతో పాటు పారిశుధ్య కార్మికులు బొట్టా సూరిబాబు, వడ్డాది దుర్గారావు సైతం ఈ అవార్డును అందుకోనున్నారు.

అమృత మంజరి అంకురం -2 పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక సూర్య భాస్కర కల్యాణ మండపంలో మనుజ్యోతి ఆశ్రమం ఆధ్వర్యంలో అమృత మంజరి అంకురం-2 పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. రెడ్డప్ప దవేజీ అధ్యక్షతన నిర్వహించిన సభలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆడిట్ అధికారి అనుసూరి వివి.సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఏ మతమైనా మంచినే బోధించాలని, విద్వేషాలను రెచ్చగొట్టరాదని అన్నారు. 8 భాషల్లో 42 చోట్ల ఈ పుస్తకావిష్కరణ ఒకే రోజు జరగడం రికార్డు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి మాజీ ఛైర్మన్ దున్న జనార్ధనరావు, ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మతుకుమల్లి శ్రీవిజయ్, వడుగు భాస్కర రెడ్డి, పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, రవికుమార్, ప్రగల్ల పాటి కనకరాజు, పట్టా ఆదినారాయణ వర్మ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న కవులు, రచయితలు

ఘనంగా జాతీయ సాహితీ సదస్సు

ప్రజాశక్తి - అమలాపురం

తెలుగు అసోసియేషన్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రప్రదేశ్ భాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అమలాపురంలో దళిత తేజాల పేరిట జాతీయ సాహితీ సదస్సు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు కె. ఉషా జ్యోతి అధ్యక్షతన జరిగిన సదస్సులో డాక్టర్ బోయి భీమన్న కవి జీవితం -సాహిత్యం అనే అంశంపై జాతీయ సాహిత్య సదస్సు జరిగింది. పలువురు కవులు రచయితలు, సాహి తీవేత్తలు పత్రసమర్పణ చేశారు. సదస్సు కన్వీనర్లుగా బివివి.సత్యనారాయణ, నల్లా నరసింహ మూర్తి వ్యవహరించారు. శ్రీ శ్రీ కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్, అరిగెల బలరామమూర్తి, రవిచంద్ర, సబ్బెళ్ల వెంకట మహాలక్ష్మి రెడ్డి, ఎం.నాగభూషణం, కోరుకొండ జాన్, పాలమూరు వెంకట్, జె.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంపై దృష్టి సారించాలి



అడిషినల్ డిపిఎం సత్యనారాయణ

ప్రజాశక్తి - మామిడికుదురు

బహుళ ప్రయోజనాలు ఉన్న ప్రకతి సేద్యంపై రైతులు దృష్టి సారించాలని అడిషనల్ డిపి ఎం. సత్యనారాయణ తెలిపారు ఈదరాడలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. అయిదు ఎకరాల విస్తీర్ణంలో 25 లీటర్ల పంచగవ్యద్రావణం పిచికరారీ చేయాలన్నారు దీనివల్ల గింజ గట్టిపడి దిగుబడి గణనీయంగా పెరుగుతుందన్నారు పంచగవ్య ద్రావణం స్ప్రెయింగ్ పై రైతులకు అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు ఎరుబండి లక్ష్మయ్య, ఎరుబండి ఫణిరామ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కుడిపూడి జానకి, చెల్లుబోయిన రాధతదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

కవి కొండల నాగేశ్వరరావు తండ్రి సత్యనారాయణ డోర్‌నెం. 24-6-7/1 వీవర్స్‌కాలనీ రాజమండ్రి తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాయొక్క ఒరిజినల్ దస్తావేజ్ **నెం.8636/1985 ది.17-10-1985** రాజమండ్రి సబ్‌రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన దస్తావేజ్ **ది.30-09-2025వ** తేదీన రాజమండ్రి ప్రకాష్‌నగర్ సెంటర్ నందు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ప్రకాష్‌నగర్ రౌండ్‌పార్క్ వద్ద పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

కవికొండల నాగేశ్వరరావు
9494008849

దస్తావేజులు పోయినవి

ది. 01-10-2025 తేదీన ఉదయం 11-00 గం.లకు పిట్టల వేమవరం సహకార సంఘం నుండి సంఘ ఉద్యోగి DCC బ్యాంక్, పెరవలి బ్రాంచ్ నకు పెరవలి మండలం, కడింపాడు గ్రామ కాపురస్తులు శ్రీ గడుగొయ్యల గోపాలకృష్ణకు సంబంధించిన రైతునేస్తం లోను File ను భద్రపరుచుటకు ద్విచక్ర వాహనం పై వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నలుపు రంగు బ్యాగులో ఉంచిన సదరు File పడిపోయినది. సదరు File నందు Original Documents Doc.No.1: 4388/2021, Doc.No.2: 3972/2023, Doc.No.3: 2038/2013, Doc.No.4: 4387/2021, Doc.No.5: 597/1998, Doc.No.6: 2005/2014, మరియు పట్టాదారు పాసుపుస్తకం కలదు. కావున సదరు File ఎవరికైనా దొరికినచో అందజేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

పిట్టల వేమవరం సహకార సంఘం
సెల్ నెం: 94919 69159

మహారాజశ్రీ అమలాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
O.S. 327/2024

Between:
Sri Guttula Srinivas, S/o. Suryanarayana, Hindu, aged 40 years, Business, D.No. 1-9, High School Road, Krapa Chintalapudi palem (PO), Mummidivaram Mandal, Dr. B.R.A. Konaseema Dt., ***...Plaintiff***

AND

Sri Guttula Srinivasa Dhakshina Murthy, S/o. Suryanarayana, Hindu, aged 35 years, Business, D.No. 5-105, Krapapalem, Sankarayagudem, Ainavilli Mandal, Dr. B.R.A. Konaseema Dist., ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాదికి దావా సమనులు మరియు ఫైలు జప్తు పిటీషను I.A. 790/2024 రులో నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు గాను **ది. 16-10-2025 సం॥న వాయిదా అయివున్నది.** కనుక ప్రతివాది వాయిదాకు **ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపర్చవలయును. లేని యెడల ప్రతివాది పరోక్షమున తీర్మానించబడును.

R.SATYANARAYANA MURTHY
Amalapuram — Advocate for Plaintiff
Dt: 04-10-2025 — Amalapuram

ప్రకటన

కాకినాడ జిల్లా, తుని మండలం, తుని కాపురస్తురాలు కురందాసు నూకరాజు గారి భార్య కురందాసు లక్ష్మి గారు నాకు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మంది కి తెలియచేయునది ఏమనగా,

ఈ దిగువ పేర్కొన్న **1వ** ప్రతి ఆస్థి ని మా క్లయింట్ తాతగారు, అమ్మమ్మగార్లైన కురందాసు కొండయ్య (లేట్) , కురందాసు సింహాచలం (లేట్) గార్లచే అనగా **ది 22-09-1997 సం. తేదిన** Un-registered దాన పట్టా దస్తావేజు ద్వారా వారియొక్క జీవితానంతరం దాఖలు పడిన ఆస్తిని మరియు ఈ దిగువ పేర్కొన్న **2వ** ప్రతి ఆస్థి ని **ది27-10-2015** సం. తేదిన తమరాన పైడన్న అనే పైడయ్య గారి కుమారుడు తమరాన అప్పారావు గారి వద్ద నుండి మా క్లయింట్ క్రయం పొంది తుని సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో దస్తావేజు **నెం 6306/2015రు** గా క్రయ దస్తావేజు వ్రాయించుకొని రిజిస్టర్ దస్తావేజు పొంది యున్నారు. సదరు 2 ప్రతుల ఆస్తులు నాటి నుండి నేటి వరకు మా క్లయింట్ హక్కు బుక్కములలో కలవు. సదరు ఆస్థి లో **1వ** ప్రతి తాలూకా తూర్పు వైపున గల 1 సెంటు భూమి మరియు **2వ** ప్రతి తాలూకా 2 సెంట్ల భూమి వెరసి మొత్తం 3 సెంట్ల ఖాళీ నివేశన స్థలంను **ది 24-03-2025న** మా క్లయింట్ కు ఏకైక కుమార్తె అయిన శ్రీమతి గొర్ల దేవి (భర్త గొర్ల మురళీకృష్ణ) పేరున తుని సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో దస్తావేజు **నెం 3942/2025రు** గా సెటిల్మెంట్ దస్తావేజును రిజిస్టర్ చెయ్యడమైనది.

కానీ ఈ మధ్య కాలం లో సారిపల్లి అప్పారావు(లేట్) గారి భార్య **1.** సారిపల్లి లోవలు, వీరి రెండు మరియు నాలుగోవ సంతానమైన అనగా **2.** సారిపల్లి గోవుందులు **3.** మొల్లు నాగమణి లు మరియు సారిపల్లి లోవరాజు కుమారుడు **4.** సారిపల్లి బాబ్జి మరియు ఇతరులతో కుమ్మక్కై దిగువ పేర్కొన్న **1వ** ప్రతి ఆస్థి మరియు సదరు ఆస్తికి కి తూర్పు వైపున గల నా క్లయింట్ కుమార్తె తాలూకా 1 సెంటు భూమితో కలిపి అక్రమం గా అక్రమించుటకు, మరియు దొంగ డాక్యుమెంట్ లు సృష్టించి, ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నం చేస్తున్నారని తెలియవచ్చింది. కావున సదరు రెండు షెడ్యూళ్ళ ఆస్తుల పై ఎవ్వరైనా ఎటువంటి లావాదీవిలు జరిపినను, అవి చెల్లనేరవని, అదేవిధంగా సదరు క్రయ విక్రయాలు మరియు అక్రమ లావాదీవులు ఏవియును కుడా నా క్లయింట్, ఆమె కుమార్తె లను బైండ్ చెయ్యజాలవని ఇందుమూలంగా యావన్మందికి తెలియపరచడమైనది.

షెడ్యూలు

పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తుని సబ్ రిజిస్టర్, తుని వద్ద కొత్తూరు గ్రామ పంచాయతి, తుని వద్ద గల కొత్తూరు గ్రామ సర్వే **నెం.142/3** దాఖల **డోర్ నెం 6-103,** ప్రస్తుతం అస్సెస్మెంట్ నెం 635రు, ప్రస్తుత **డోర్ నెం9-50** రు గల పెంకుటిల్లు మరియు ఖాళీ నివేశన స్థలం యొక్క సరిహద్దులు.

1వప్రతి:- తూర్పు:- ఇందలి 2వ ప్రతి ఆస్థి ,
పడమర:- గొర్ల తిక్కన్న(లేట్) కుమారుడు చిన్న రామకృష్ణ గారి ఇల్లు,
దక్షిణం:- ఈపి లోవరాజు గారి ఇల్లు,
ఉత్తరం:- రోడ్,
2వప్రతి:- తూర్పు:- కిల్లాడ దొంగ బాబు ఇల్లు,
పడమర:- ఇందలి 1వ ప్రతి ఆస్థి,
దక్షిణం:- గొర్ల చిన్న అప్పారావు గారి ఇల్లు,
ఉత్తరం:- రోడ్,

ఆకాశపు కేశవ నాగ మల్లేశ్వరరావు
అడ్వకేట్, అన్నవరం
అన్నవరం — శంఖవరం మండలం
ది.06-10-2025 — సెల్ నెం.8019970001

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో ఆదివారం శరత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సమితి సమావేశం జరిగింది. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ ను కొనియాడుతుంటే, రాష్ట్రంలోనూ, దేశంలోనూ కుల, మత ఉన్మాదులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలపై దాడులకు పాల్పడుతున్న వారిని గుర్తించి, మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి సుధీర్,పై శ్రీనివాస్, ఎం.ఆశీర్వాదం, టి.దుర్గ బాబు, ఐ.పాపారావు, బి. సత్యనారాయణ, డి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి దాతల విరాళాలు

ప్రజాశక్తి - మామిడికుదురు



దాతకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న పర్యవేక్షకులు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్ కు ఆదివారందాతలు విరాళాలు అందజేశారు. ఏలూరుకు చెందిన నక్కిన శివనాగమయ్య, పద్మావతి దంపతులు రూ 10,116, అలాగే ఉప్పలగుప్తం వాసులు కొమ్మోజు ధనలక్ష్మి కుటుంబ సభ్యులు రూ 10,011 విరాళముగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు. దాతలు ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం, శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదము అందజేశారన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్)వారి కోర్టు రాజమహేంద్రవరం
E.P.No.83/2025 in O.S.No.1037/2022

Between:-
Smt.Bommana Vijaya Lakshmi **...DHR/Plaintiff**

And

Marapati Sandeep S/o.Mahesh, D.No.76-2-10, Saibaba Temple Street, Ashok Nagar,Kakinada. **...JDR/Deffendant**

పై నంబరు E.P లో జెడిఆర్/డిఫెండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావునా **ది.14-10-2025 సం॥రం॥** తేదీ ఉదయం **10.30ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై E.P లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు E.P మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.శ్రీనివాసరావు
రాజమండ్రి — అడ్వకేట్
5-10-2025 — రాజమండ్రి

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT KAKINADA(MACT)
MVOP No.66/2022

Between:-
Arjilla Santhi **...Petitioner**

And

Yentapally Seshu Kumar and other's **...Respondants**

To
R2) Madaka Satyanarayana S/o.Pyditalli Owener of Car Bearing No.**AP05EU0593**, D.No.64-7-20, Ramalayam Back Street, Pratapnagar, Kakinada.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.13-10-2025** తేదికి వాయిదా వేసినారు. కావున మీరు ఆ రోజు ఉదయం **గం॥10.30ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

దూడల లక్ష్మణరావు, అడ్వకేటు
డోర్‌నెం.11-15-9,
D.M.D.O ఆఫీసు ఎదురుగా
రామారావుపేట, కాకినాడ
సెల్.8822112345

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) AMALAPURAM
E.P .48/2016, O.S. 57/2005

Between:

1. Smt Pamu Anasuya (died)

2. Pamu Ramana Raju, S/o Prasada Rao, Hindu, age 62 Years, Plot No.302, Vietla Towers, Opp: Visaka Eye Hospital, Peda Waltare, Visakapatnam-17, Visakapatnam Dist, and Visakapatnam DMC.

3. Pamu Veerraju, S/o Prasada Rao, Hindu, age 58 Plot No.302, Vietla Towers, Opp: Visaka Eye Hospital, Peda Waltare, Visakapatnam-17, Visakapatnam Dist, and Visakapatnam DMC.

4. Smt Pamu Satya Sri, W/o Bonda Radha Krishna, Hindu, age 56 years, Plot No.302, Vietla Towers, Opp: Visaka Eye Hospital, Peda Waltare, Visakapatnam-17, Visakapatnam Dist, and Visakapatnam DMC.

5. Smt Pamu Padmalatha, D/o Prasada Rao, Hindu, age 60 Years, Plot No.302, Vietla Towers, Opp: Visaka Eye Hospital, Peda Waltare, Visakapatnam-17, Visakapatnam Dist, and Visakapatnam DMC.

(DHrs 2 to 5 are recognized as Lrs of deceased 1st DHr as per orders in memo dt. 17-04-2012) ***...DHrs***

AND

1. Sri Mellam Balakrishna, S/o Narayudu, Hindu, age 63 years, Cultivation, Ramalayam Peta, Yedurlanka, I. Polavaram Mandal, E.G.Dt., Mummidivaram DMC.

2. Smt Pamu Sasi Devi (Died)

3. Sri Pamu Vijaya Kumar (Died)

4. Pamu Vijayasri, W/o. Vijyakumar, Hindu, age 52years, House wife, D.No.9-11-2/3, Chidilapora Gandhi Nagar, Kakinada, E.G.Dt., Kakinada DMC.

5. Pamu Sravyasri, D/o. Vijaykumar, Hindu, age 26years, Student, D.No.9-11-2/3, Chidilapora Gandhi Nagar, Kakinada, E.G.Dt., Kakinada DMC.

6. Pamu Avinash Prasad, S/o. Vijaykumar, Hindu, age 24years, Student, D.No.9-11-2/3, Chidilapora Gandhi Nagar, Kakinada, Kakinada DMC. ***...JDrs***

పై నెంబరు అమలు గ్రంథములో 5 మరియు 6 JDrs కు Or 21, R 22 CPC నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలుకుగాను **ది. 16-10-2025 సం॥న వాయిదా అయివున్నది.** కనుక పై నెంబరు అమలు గ్రంథములో 5 మరియు 6 JDrs వాయిదాకు **ఉదయం గం॥ 10.30 ని॥ల లగాయితు** పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియపర్చవలయును. లేని యెడల 5 మరియు 6 JDrs పరోక్షమున తీర్మానించబడును.

R.SATYANARAYANA MURTHY
Amalapuram — Advocate for DHrs
Dt: 04-10-2025 — Amalapuram

ఆగని లంక రైతుల గుండె కోత



కొత్త రివిట్మెంట్ ప్రాంతంలో నదీ కోత

క్రొత్త, పాత గ్రోయిన్స్‌కు గండ్లు

ప్రజాశక్తి - ఆలమూరు

ఎప్పుడు వరదలు వచ్చినా బడుగువానిలంక గ్రామంలో లంక భూములు కోతకు గురై నదీ గర్భంలో కలిసిపోతుండడంతో రైతుల ఆవేదన చెందుతున్నారు. అలా ఇప్పటివరకు నదిలో వరద తాకిడికి కొట్టుకుపోయిన భూములు ఈ ఒక్క గ్రామ పరిధిలోనే సుమారు 800 ఎకరాల వరకు ఉన్నాయి. 2006లో అప్పటి సిఎం వైఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో ఈ గ్రామంలో నదీకోత అధికంగా ఉండే చోట గ్రోయిన్స్ స్టోన్ వాల్ రివిట్మెంట్ నిర్మించారు. అప్పటినుంచి ఆ ప్రాంతంలో నది కోత తగ్గింది. అయితే ఈ రివిట్మెంటు లేని ప్రాంతాల్లో భూమి కోతకు గురవుతూనే ఉంది. దీంతో రెండేళ్ల క్రితం రిలయన్స్ గ్యాస్‌పైపు లైన్ సంస్థ వారు సుమారు రూ.42 కోట్లతో మరి కొంతమేర రివిట్మెంట్ పనులు చేపట్టారు. అయితే మూడు రోజులుగా ఈ కొత్త, పాత రివిట్మెంట్లు కలయిక ప్రాంతంలో మళ్లీ కోత మొదలైంది. ఇందులో కొంత పాత రెవిట్మెంట్‌కు, కొంత కొత్త రివిట్మెంట్ కు చెందిన ప్రాంతంలోను గండిపడి పొలాల్లోకి చొచ్చుకు పోతుంది. ఈ బర్మా సొసైటీ కు చెందిన భూముల్లో రెండు చోట్ల ఇప్పుడు నదీ కోత విపరీతంగా ఉంది. కేవలం ఈ మూడు రోజుల వ్యవధిలోనే అరటి, దొండ, గులాబీ వంటి పంటలతో ఉన్న ఈ భూములు కొట్టుకుపోతున్నాయి. ఇదిలా కొనసాగితే లంక భూములు తర్వాత జిరాయితీ భూములతో పాటు బడుగువానిలంక గ్రామానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. అందుకనే వరద తగ్గుముఖం పట్టిన తర్వాత ఈ ప్రదేశంలో మళ్లీ రివిట్మెంట్ పనులు చేపట్టాలని రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని రైతాంగం కోరుతున్నారు.

పటిష్టమైన నిర్మాణాలు జరగాలి



భూములు నది కోతకు గురవకుండా ఉండాలంటే అత్యంత పటిష్టమైన నిర్మాణాలు అధికార యంత్రాంగ పర్యవేక్షణలో జరగాల్సి ఉంది. అలా చేసి ఉంటే ఇలా కోతకు గురయ్యేవి కాదు. దీనికి తగి నట్లుగా ప్రభుత్వ యంత్రాంగం రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ భూమి లేకపోతే మా కుటుంబాలు వీధిన పడతాయి.

-వరసాల వెంకటేష్, రైతు,బివి.లంక

ప్రభుత్వం చర్యలు చేపట్టాలి



ప్రస్తుతం బర్మా సొసైటీ భూములు నదికోతకు గురవుతున్నాయి. సుమారు ఈ మూడు రోజుల వ్యవధిలో రెండు ఎకరాల వరకూ కోతకు గురై నదీ గర్భంలో కలిసిపోయింది. దీని తర్వాత ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన భూములు ఉన్నాయని వారంతా రోడ్డున పడతారు. ప్రభుత్వ యంత్రాంగం వేగంగా చర్యలు తీసుకోవాలి.

-కప్పల గణేష్, రైతు, బివి.లంక

పాత, కొత్త రివిట్మెంట్ల ప్రాంతంలో కోత ఉంది



కొంత పాతది, కొంత కొత్తది రివిట్మెంట్ల ప్రాంతంలో భూమి నదీ కోతకు గురైన మాట వాస్తవమే. సిబ్బందితో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించాము. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం. వరద తగ్గు ముఖం పట్టిన వెంటనే పరిస్థితిని అంచనా వేస్తాం. దీనిపై ఉన్నతాధికారులకు అంచనాలతో కూడిన నివేదిక అందజేస్తాము.

-ఆర్.విశ్వనాథరాజు, హెడ్ వర్క్స్, ఎఇ